


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 30, నవంబర్ 2023 | 8 పేజీలు





# ఎన్నికలకు భారీ బందోబస్తు

**మంగపేట మండలంలో విస్తృత తనిఖీలు**

**మంగపేట ఎస్ఐ రవికుమార్**

మంగపేట నవంబర్29, ప్రభాతవార్త

నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మంగపేట మండలంలోని 25గ్రామ పంచాయితీల్లో ఉన్న 46పోలింగ్ స్టేషన్‌లలో 3వందల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ జి.రవికుమార్ తెలిపారు. మావోయిస్టు సమస్యాత్మక ప్రాంతంగా మండలంలోని మంగపేట, కమలాపురం, రమణక్కపేట, మల్లూరు, రాజుపేట గ్రామాలను క్రిటికల్ పోలింగ్ ప్రాంతాలుగా గుర్తించినందున అక్కడ భారీ పోలీస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని పోలీసులకు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకే పోలింగ్ ఉంటుందని తెలిపినందున మండల ప్రజలు ఈసమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మండల ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా పోలింగ్‌లో పాల్గొని స్వేచ్ఛగా ఓటు వేయాలని ఎస్ఐ కోరారు. పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సీఆర్పీఎఫ్, ఓడీ, ఎల్‌డబ్ల్యు ఈ, హోంగార్డులు, సివిల్ పోలీస్ బలగాల ఆధ్వర్యంలో పెట్రోలింగ్ మొదలు పెట్టినట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీలు ప్రజలు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగే విధంగా పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## ఎన్నికల్లో పంపిణీ చేస్తున్న నగదు పట్టివేత

మహబూబాబాద్,నవంబర్29,ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు డబ్బులను పంపిణీ చేస్తున్న సమయంలో ఎన్నికల ఫ్లైయింగ్‌స్క్వాడ్ అట్టి నగదును పట్టుకొని సీజ్‌చేశారు. వివరాల్లోకి వెళితే.. మున్సిపాలిటి పరిధిలోని మార్వాడి బజార్‌లో ఓటర్లకు రజాలిపేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త డబ్బు పంపిణీ చేస్తున్నారని సమాచారం మేరకు అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న రూ.43వేలను సీజ్‌చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వేరువేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తుల మృతి

మహబూబాబాద్‌రూరల్,నవంబర్29,ప్రభాతవార్త

వేరువేరు సంఘటనల్లో ఇద్దరు రైతులు మృతిచెందిన సంఘటన బుధవారం మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ శివారు రోటిబండతండా, తూదియాతండా, బేతోలు ప్రాంతాలలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బేతోలు గ్రామానికి చెందిన గుగులోతు సురేష్(35) ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని రెండు ఎకరాల్లో పొలం వేసి మిగిలిన మూడు ఎకరాల్లో మిర్చితోట సాగుచేశాడు. ఈ క్రమంలో సాగుచేసిన పంట సరైన రీతిలో చేతికి రాకపోగా పంటసాగుకోసం తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై గత నాలుగు రోజుల క్రింత పురుగులమందు త్రాగగా చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. మృతునికి భార్య సునీత, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

-కాగా రెండు రోజుల క్రితం బిజెపి నరేంద్రమడీ సభకు వెళ్లిన క్రమంలో కొంతమంది కార్యకర్తలను సభకు తీసుకెళ్లగా డబ్బుల పంపకాలలో రోటిబండ తండా గ్రామపంచాయతీ శివారు దుదియాతండాకు చెందిన తేజావత్ శ్రీనివాస్ (30)పై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడిచేయడంతో మనస్థాపానికి గురై పురుగులమందు తాగి మృతిచెందాడు. మృతునికి భార్య సంధ్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎలిగేడు,ప్రభాతవార్త :

గురువారం జరిగే సార్వత్రిక ఎఇన్నకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.మండలంలో 22 పోలింగ్ బూతులు ఉండగా పురుషులు తొమ్మిది వేల ఐదు మహిళలు తొమ్మిది వేల రెండు వందల ఆరవై ఒక ట్రాన్స్ జెండర్ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో మొత్తం 18266 మంది ఓటర్లు ఉన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సివిల్ పోలీసులతో పాటు కేంద్ర బృందాలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్నికల కోసం పూర్తయిన ఏర్పాట్లు

**పోలింగ్ కేంద్రాలకు ఈవిఎంల తరలింపు**

ధర్మపురి,ప్రభాతవార్త :

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న నిర్వహించే పోలింగ్ కోసం ఎన్నికల అధికారులు బుధవారం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ధర్మపురి కళాశాల మైదానంలో ఎన్నికలకు అవసరమైన ఈవిఎంలు,సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టగా అధికారులు, సిబ్బంది ఉదయం వేళలో కళాశాల వద్దకు చేరుకున్నారు.గురువారం నిర్వహించే పోలింగ్ కోసం ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అలాగే 269 మంది పిఒలు,269 మంది ఎపిఒలు తమకు కేటాయించిన ఈవిఎంలు ఇతర సామాగ్రిని ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు.పోలింగ్ కోసం 607 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, నియోజకవర్గంలో 79 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. ుకు ఏర్పాటు చేశారు.ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు సందర్శించారు.

# పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి



గార్ల, నవంబర్29 ప్రభాతవార్త:

నేడు మండలంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపిడిఒ రవీందర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించి ఎన్నికల సిబ్బందికి పలుసూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా 31పోలింగ్ బూతులను మొత్తం 345మంది సిబ్బందితో 6రూట్లును ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు, పోలింగ్ బూతులలో విద్యుత్ సౌకర్యం, మంచినీటి వసతితో మౌళికవసతుల ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉదయం 5.30గంటల సమయంలో 90నిమిషాల పాటు మాక్‌పోలింగ్ నిర్వహించి తదుపరి 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఓటర్లు గమనించాలని సూచించారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా ఓటర్లు సజావుగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

### చేపటల వేటకు వెళ్లి కుంటలో పడి వ్యక్తి మృతి

మహముత్తారం, నవంబర్ 29, ప్రభాతవార్త



మహముత్తారం మండలకేంద్రానికి చెందిన అజ్మీరా బుజ్జా(42) అనే వ్యక్తి బుధవారం ఊరకుంటలోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందాడు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించినట్లు మహముత్తారం (అదవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-తాసీల్దార్ డి.శ్రీనివాస్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**



మహముత్తారం, నవంబర్ 29, ప్రభాతవార్త

పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తహశీల్దార్ డి.శ్రీనివాస్, యంపిడిఒ పెద్ది ఆంజనేయులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మొత్తం 24గ్రామాలలో 27పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9685పురుషులు, 9841 స్త్రీలు మొత్తం 19526ఓటర్లు ఉన్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పిఒ, ఒక ఏపిఒ ఇద్దరు ఓపిఒలు, పోలీసు అధికారి ఉంటారని తెలిపారు. పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా తహశీల్దార్ డి.శ్రీనివాస్, యంపిడిఒ పెద్ది ఆంజనేయులు మాట్లాడారు. 18సంవత్సరాలు దాటి ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామాలలో గత నెల రోజులుగా ఓటు ప్రాముఖ్యతపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు యువకులు ముఖ్య పాత్ర పోషించాలని సూచించినట్లు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలు

**- మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్**

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో మున్సిపల్ పి. శాంతికుమార్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం చొప్పదండి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల గాంధీనగర్ (చింతలబడి) మూడు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిమిత్తం ప్రజా సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ఓటర్ల మౌళిక సదుపాయాల నిమిత్తం త్రాగునీరు, వికలాంగుల సౌకర్యార్థం వీల్ చైర్లు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, విద్యుత్ లైట్లు, అత్యవసర వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ ప్రత్యేక అలంకరణలతో సర్వం సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. పట్టణ ఓటర్లు తమ ఓటును తమయొక్క పోలింగ్ స్టేషన్లలో తప్పకుండా వినియోగం చుకుని ఓటింగ్ శాతాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 29, నవంబర్ 2023 8 పేజీలు


## ఓటు హక్కును వినియోగించుకోవాలి



**జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్**

*ప్రభాతవార్త-సుబేదారి:*

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు, పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కోరారు. ఉన్నటువంటి

8లో...

# ఎన్నికలకు... సర్వం సిద్ధం

వివరాలు 4 లో..






- కమాండ్ కంట్రోల్‌రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

**జిల్లాలోని మూడు నియోజకవర్గాలు 098 జనగామ, 099 స్టేషన్‌ఘన్‌పూర్, 100 పాలకుర్తిలలో జరిగే శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఈసందర్భంగా మూడు నియోజకవర్గాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగు తున్న పనుల గురించి రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు పంపిణీ కేంద్రా లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనం తరం జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య మాట్లా డుతూ జిల్లాలో మూడు నియోజక వర్గాలలో**

జరుగుతున్న ఎన్నికల నిర్వహణపట్ల తీసుకోవాల్సి న చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీచేశారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని, ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధి కారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాల యంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతీక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగు..

వివరాలు 4 లో..



*ప్రభాతవార్త-బాలసముద్రం:*

కారులో డబ్బులు తీసుకెళ్తూ దొరికిన వరంగల్ అర్బన్ ఎక్సైజ్ సీఐ అంజిత్ రావును సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్త ర్వులు ఇచ్చింది.పర్మిషన్ లేకుండా హెడ్క్వార్టర్స్ నుంచి వెళ్లినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొంది.ఈ నెల 27న వరంగల్ నుంచి కారులో డబ్బులు తీసుకెళ్తుండగా

8 లో..

# డబ్బులతో దొరికిన సీఐ సస్పెండ్

మేడ్చల్ జిల్లా చెంగిచర్ల వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను అడ్డుకుని,దాడి చేశారు.సుమారు రూ.6 లక్షల వరకు నగదును గుర్తించారు.

# పోలింగ్ నిర్వహణకు సకల... ఏర్పాట్లు పూర్తి

5లో..



- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా
- భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 317పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ
- పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ భూపాలపల్లి అసెంబ్లీ
- నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతా వరణంలో నిర్వ హించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా కలిసి భూపాలపల్లి స్థానిక అంబే ద్కర్ స్టేడి యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రా న్ని పరిశీలించి అధి కారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రా లలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి

# విచ్చలవిడిగా మద్యం పంపిణీ

**అడ్డుకోవడంలో రెండు శాఖల విఫలం**

*(పరకాల-ప్రభాతవార్త)*

అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం అయిన నాటి నుంచే మద్యం ఏరలైపారింది. ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం కాగానే అన్ని రాజకీయ పక్షాలు మద్యం దంపులపై దృష్టి సారించాయి. నెల రోజుల ముందే తమకు అవసరం అయిన మద్యం నిలువలు పెట్టుకున్నారు. నియోజకవర్గాల్లోని 7 మండలాల్లో లక్షలాది రూపాయల మద్యం కోసం ఖర్చు చేశారు. ప్రదాన పార్టీల అభ్యర్థులు ఎవరు తక్కువ కాకుండా మద్యం కోసం డబ్బులు వెదజల్లారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలువాలని మద్యంతో ఓటర్లకు గాలం వేశారు. ప్రధాన పార్టీల అభ్య ర్థులంతా ఆర్థికంగా బలంగా ఉండటంతో ఎవరికి వారు డబ్బులను విరివిగా ఖర్చు చేసి నట్లు తెలి సింది. ముగ్గురు ప్రదాన పార్టీల అభ్య ర్థులు, వారి అను చరులు మద్యం కోసం దాదాపు 5 కోట్లు వెచ్చిం చి నట్లు



# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల నిర్వాహణలో భాగంగా గురువారం రోజున పోలింగ్ నిర్వహించుటకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్వో కృష్ణవేణి అన్నారు. బుదవారం ఉదయం ఏడు నుంచి ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాలు పనిచేస్తాయని నియోజకవర్గాలలో మొత్తం 16 అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని ఓటింగ్ ప్రశాంతంగా జరుగుటకు పొలిటికల్ పార్టీలు, ప్రజలు సహకరించాలని వారు అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,32,179 అని అందులో పురుషులు 1,14,358 మహిళలు, 1,17,815 ఉన్నారని వారు అన్నారు. బుధవారం రోజున మార్కెట్ యార్డు గోదారం 9లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో వీవీఎం, వీవీ ప్యాట్స్ పంపిణి ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా



ముగిసిందని మొత్తం సెక్టర్లు 34, అందులో 3 రిజర్వ్ అని, 33 రుట్లలో పోలింగ్ సిబ్బందితో పాటు ఎవియం, వివిప్యాట్‌లను సంబంధిత పోలింగ్ కేంద్రాలను పోలీసు భద్రతతో తర లించడం జరిగిందని వారు తెలిపారు. 150 వెబ్ క్యాస్టింగ్, 41 క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లు, 62 మైక్రో అబ్జర్వర్లను ఆలాట్ చేయడం జరిగిందని అన్నారు. పోలింగ్ అధికారులు 325, సహాయ పోలింగ్ అధికారులు 325, అదనపు పోలింగ్ అధికారులు 650 ఉన్నారని అన్నారు. మొత్తం పోలింగ్ సిబ్బంది 1300 కాగా 77 రిజర్వ్‌గా ఉన్నారని అన్నారు. పోలింగ్‌కి 707 బ్యాలెట్ యూనిట్స్, 353 కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్ 396లు వినియోగించడం జరుగు తుందని వారు అన్నారు. నియో జక వర్గంలో 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను, మహిళలు పోలింగ్ కేంద్రాలు, పీడబ్ల్యూడీ పోలింగ్ కేంద్రాలు, యూత్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరి గిందని వారన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సంపేట తహసీల్దార్ విశ్వ ప్రసాద్, నల్లబెల్లి తహసీల్దార్ రాజేష్, ఖానాపూర్ కిరణన, నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్, దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్ర, చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్, రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటి పేజి తరువాయి

పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి చేయడం జరుగుతుందని, ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధి కారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి కార్యాల యంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతీక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించడం జరుగు తుంద న్నారు. జనగామ జనరల్ అబ్జర్వర్ పి.రమణ సరస్వతితో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాల యంలో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలను సిస్టం ద్వారా ఎఫ్ఎస్టీ




టీంల పనితీరు, చెక్ పోస్టుల నిర్వహణను పరిశీలించారు. అదే విధంగా నేడు జరగబోయే ఎన్నికలకు జిల్లాలోని అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జన్‌గామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు రోహిత్‌సింగ్, మురళీ కృష్ణ, రాంమ్మూర్తి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- నియోజకవర్గ వారిగా ఓటర్ల వివరాలు..:**

జనగామ నియోజకవర్గ పరిధిలో ఏడు మండ లాలు, 191గ్రామాలు, 277పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 2,37,108మంది



ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 1,18, 160, మహిళలు 1,18,939మంది, 9మంది థర్డ్ జండర్లు ఉన్నారు. అదేవిధంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో మొత్తం 9మండ లాలు ఉండగా, 119గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 290పోలింగ్‌స్టేషన్లతో మొత్తం 2,42,981ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,20,848మంది, మహిళలు 1,22,132మంది ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో మొత్తం ఆరు మండలాలు ఉండగా, 178గ్రామాలు, 294పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం ఓటర్లు 2,3,730 ఉండగా, వీరిలో పురుషులు 1,22,040 మంది



ఉండగా, మహిళ ఓటర్లు 1,21,682 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 8మంది ఉన్నారు.

**- జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో 53మంది అభ్యర్థులు..**

జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి కాగా, అందులో భాగంగా జనగామ నియోజకవర్గానికి 19మంది అభ్యర్థులు బరిలో ఉండగా, స్టేషన్ ఘన్‌ఫూర్



నియోజకవర్గానికి 19మంది అభ్య ర్థులు, పాలకుర్తి నియోజకవర్గానికి 15మంది అభ్య ర్థులు బరిలో ఉండగా మొత్తం మూడు నియోజక వర్గాలకు సంబంధించి 53మంది అభ్యర్థుల భవితవ్యం నేటి ఓటింగ్‌తో తేలనుంది.

**- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సామాగ్రి అందచేత..:**

జనగామ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆధ్వర్యంలో నేడు(గురువారం) జరిగే పోలింగ్‌కు పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు తదితర పోలింగ్ సామాగ్రిని సంబందిత అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బంది వారి వారికి కేటా యించిన వాహనాలలో పోలింగ్ బూత్ కేంద్రా లకు పోలింగ్ సామాగ్రితో సిబ్బంది తరలివెళ్లారు.



## 14వ రోజు కొనసాగిన మహా అన్నదానంలో మాలధార స్వాములు

నర్సంపేట, నవంబర్ 29, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణం యందు శ్రీ ధర్మశాస్త్ర ఆలయ దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం 23వ మండల పూజ మహోత్సవ మహా అన్నదానంలో దాతలుగా శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, మేర్గు స్వామి (దసరాపల్లి), మామిండ్ల రమేష్(మొండ్రాయి), తులసి క్యాటరింగ్ కటకం అజయ్ (గిర్నిబావి), వాంకుడోత్ రాజేందర్(విశ్వనాథపురం), అయితా సత్తయ్య(కమలాపురం), అజ్మీర శంకర్(చంద్రయ్యపల్లె) దాతలుగా వీరికి ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు స్వీకరించగా స్వామి వారి విగ్రహానికి పూజల అనంతరం నైవేద్యం సమర్పించగా చైర్మన్ మాట్లాడుతూ బుధవారం జరుగుతున్న అన్నదానంలో దాతలుగా వారి సమయాన్ని బుధవారం ఇవ్వకపోగా ముందస్తు మాలదర స్వాములకు శిరస్సు వంచి నమస్కారం తెలిపి స్వాగతం పలికారు.ప్రతి భక్తుడు ఆలయ సేవకుడులా ఆలయ నిర్మానంలో కూడా ససహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్తా, శ్రీరాముల శంకరయ్య, భూపతి రాజశేఖర్, దేవాలయ కమిటీ మరియు ఆలయ గుమస్తాలు దేశి రాము, పూల శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.


# విచ్చలవిడిగా మద్యం పంపిణీ

మొదటి పేజి తరువాయి

మద్యం కోసం దాదాపు 5 కోట్లు వెచ్చించినట్లు సమాచారం.బూత్‌ల వారిగా ప్రతి పార్టీ మద్యం కేసులను తమ ప్రదాన గ్రామ కార్యకర్తలకు అందజేశారు.పరకాల అసెంబ్లీ పరిధిలోని 7 మండలాల్లో 239 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు.మూడు ప్రధార రాజకీయ పార్టీలు ప్రతి బూత్‌కు 10 నుంచి 16 కేసుల క్వార్టర్ మద్యంను సరఫరా చేశారు.గ్రామాల్లో వున్న కార్యకర్తలు ఓటర్లు వారీగా వీటిని పంపిణీ చేశారు.ఒక్కో కేసులో 48 క్వార్టర్లు ఉంటాయి.ఇది కాకుండా పార్టీ కార్యకర్తలకు,ప్రచారంలో పాల్గొన్న వారికి ప్రతి రోజు క్వార్టర్లు, ఫుల్ బాటిళ్లు, బీర్లు సరఫరా చేశారు.గత రెండు రోజులుగా 2 వేలకు పైగా కేసుల మద్యం ఓటర్ల పంపిణీకి ఉపయోగించినట్లు సమాచారం.గ్రామస్థాయిలో పేరున్న లీడర్లు, యూత్ సభ్యులకు ఫుల్ బాటిళ్లు, బీరు బాటిళ్లను సరఫరా చేశారు.చిన్న చిన్న గ్రామాలు, తాండాలకు భారీ మద్యం పంపిణీ జరిగింది.మొదటి నుంచి అన్ని పార్టీలు మద్యం నిలువలపై దృష్టి సారించి డంప్ చేశారు.గత రెండు రోజులుగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి విచ్చలవిడిగా మద్యం పంపిణీకి పూనుకున్నారు.అన్ని రాజకీయ పార్టీల నాయకులు మద్యం పంపిణీకి పూనుకోవడంతో ఫిర్యాదు చేసేవారు కరువయ్యారు.లక్షలాది రూపాయల మద్యం పంపిణీ జరిగిన అడ్డుకోవాల్సిన ఎక్సైజ్, పోలీస్ శాఖ చూస్తూ ఊరుకుంది.గ్రామాల్లో మద్యం పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతున్నా అడ్డుకునే వారు కరువయ్యారు.ప్రతి పార్టీ దాదాపు మద్యం కోసమే రూ.2 కోట్ల వరకు ఖర్చు చేసినట్లు సమాచారం.ప్రతి ఓటర్‌కు అన్ని పార్టీల నుంచి మద్యం క్వార్టర్లు అందటంతో ఓటర్లు పండుగ చేసుకుంటున్నారు.ప్రణాళికబద్దంగా బూత్ కమిటీ సభ్యులు తమతమ ఓటర్లకు మద్యం సీసాలు పంపిణీ చేసినట్లు సమాచారం.అన్ని పార్టీలు ఒకేబాట పట్టడంతో ఓటర్లకు మద్యం అందినంత అందుతోంది.

**బూత్‌ల వారీగా డబ్బులు పంపిణీ..**

పోలింగ్ బూత్‌ల వారీగా అన్ని పార్టీలు డబ్బులను పంపిణీ చేసినట్లు సమాచారం.ప్రతి పోలింగ్ బూత్‌కు మూడు పార్టీలు కలిపి దాదాపు 3వేలు అందజేసినట్లు తెలిసింది.అంతేకాకుండా యూత్ సంఘాలు, కుల సంఘాల వారీగా విందులు ఏర్పాటు చేసి వారి కోరికలు తీర్చినట్లు తెలిసింది.



# ఎన్నికలకు సర్వం సిద్ధం

- నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 717 మంది సిబ్బంది నియామకం
- సామాగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది
- సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా

పరకాల- ప్రభాతవార్త:

నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గానికి ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోలింగ్ సామాగ్రిని బుధవారం ఎనుమాముల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద పంపిణీ చేశారు. పోలింగ్ సంద ర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు....

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పరకాల నియోజక వర్గంలోని అధికారులు సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని బుధవారం అందజేశారు. నియోజక వర్గంలో రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు సామాగ్రిని వాహనాల్లో తరలించారు.



### నియోజకవర్గంలో 239 పోలింగ్ కేంద్రాలు...

నియోజకవర్గంలో 239మంది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు గాను 717కు పైగా పోలింగ్ సిబ్బందిని నియమించారు. మొత్తం 22 రూట్లలుగా విభజించారు. 239 మంది సెక్టోరియల్ అధికారులు, 239మంది పోలింగ్ అధికారులు, 239మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 478మంది ఓపిఒలతో పాటు మరో 15 శాతం అదనపు సిబ్బందిని నియ మించి నట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలి పారు. వీరితో పాటు 22మంది వెబ్‌కాస్టింగ్ సిబ్బందిని నియమించారు. ఎనుమాముల మార్కెట్ లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ నుంచి సిబ్బందిని, ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లతో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. సిబ్బందికి భోజన వసతిని ఏర్పాటు చేసి వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు సాయంత్రం తరలించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీఏస్ కంట్రోల్ యూనిట్ 1, బ్యాలెట్ యూనిట్1, వీవీప్యాట్ ఒకటి చొప్పున పోలింగ్ సిబ్బందికి అందజేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదు మందిని సిబ్బందిని నియమించినట్లు ఆర్వో శ్రీనివాస్ తెలిపారు.

### పటిష్టబందోబస్తు....

ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. నియోజక వర్గంలో 239మంది పోలింగ్ కేంద్రాలకు గాను 400 మందికి పైగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఇందుకు గాను ఇద్దరు ఏసిపిలు, 4గురు సీఐలు, 13మంది ఎస్ఐలు 444 మంది పోలీస్ సిబ్బంది, 225 కేంద్ర బలగాల సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందుకు 22 రూట్లు ఏర్పాటు చేసి 239మంది పోలింగ్ కేంద్రా ల్లో 58 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆ కేంద్రాల వద్ద 7గురి చొప్పున పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.



# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



బుధవారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా కలిసి భూపాలపల్లి స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్



అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాత్రికేయులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 317పోలింగ్ కేంద్రాలను 29సెక్టార్లలుగా విభ జించామని అన్నారు. మన వద్ద 25% అద నంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40%అదనంగా వివిప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా కేటా యించిన ఈవిఎం యంత్రాలు పంపిణీ చేశామని, ప్రతి సెక్టార్ అధికారి వద్ద 2బ్యాలెట్ యూనిట్లను, 2కంట్రోల్ యూ నిట్లు, 4వివిప్యాట్‌లను రిజర్వ్ కేటా యించడం జరిగిందని, మాక్పోల్ సమ యంలో లేదా పోలింగ్ సమయంలో ఎక్కడైనా ఈవీఎం యంత్రాలు మొరాయిస్తే వెంటనే సెక్టార్ బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఉదయం సమయంలో ఫ్రెష్ అయ్యేందుకు టూత్ పేస్ట్, సబ్బులతో పాటు పని ఒత్తిడికి గురి కాకుండా మధ్యలో రిఫ్రెష్ అయ్యేందుకు వీలుగా ఆలు, టమాటా చిప్స్‌లు, సాల్ట్ బిస్కెట్స్ లాంటి స్నాక్స్ వారికి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నేడు జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియో గించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనే పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లా లోని అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోద వుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్య త్తును నిర్దేశి స్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీల కులు, సంబ ంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ



మహబూబాబాద్,నవంబర్29,(ప్రభాతవార్త

ఈ నెల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో బుధవారం జిల్లా ఎన్నికల సామాగ్రిని ఆయా పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక రిటర్నింగ్ అధికారి అలివేలుతో కలసి పరిశీలించి పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకో వాలన్నారు. పోలింగ్ సమయంలో టెక్నికల్ సమస్యలు ఏమైనా తలెత్తినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఉదయం మాక్‌పోలింగ్ నిర్వహించి అంతా సరిచూసుకున్నాక 7గంటల నుండి పోలింగ్‌ను మొదలు పెట్టాలన్నారు. సాయంత్రం 5గంటల వరకే పోలింగ్ జరుగనుందన్నారు. ఆయన వెంట ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.

# ఓటరుస్లిప్ అందనివారు ఓటర్‌హెల్ప్‌లైన్ ద్వారా ఓటు వినియోగించుకోవాలి

మహబూబాబాద్,నవంబర్29,(ప్రభాతవార్త

ఓటరు సమాచార స్లిప్ అందని వారు ఓటరు హెల్ప్‌లైన్ పోర్టల్ ద్వారా చూసుకొని ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అదేవిధంగా ఓటరు గుర్తింపు కార్డు లేనివారు ప్రభుత్వం గుర్తించి ఆధార్, జాతీయ గ్రామీణ ఉపాధిహామి జాబ్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఆరోగ్యబీమా కార్డు, డ్రైవింగ్‌లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్.జి.ఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, పెన్షన్ ధృవీకరణపత్రం, ఉద్యోగులకు జారీ చేసిన ఉద్యోగుల గుర్తింపు కార్డు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు జారీ చేసే కార్డు, దివ్యాంగులకు జారీచేసిన కార్డులలో ఏదైనా ఒకటి వెంట తీసుకొని ఓటుహక్కు వినియోగించుకొవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరు తమ ఓటుహక్కును విధిగా ఉపయోగించుకోవాలని కోరారు.

# కార్తీక మాసంలో అన్నదానం పుణ్యకార్యం

-ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు



పరకాల, నవంబర్ 29, (ప్రభాతవార్త

కార్తీక మాసంలో శివాలయాలకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్యకార్యం అని భవాని కుంకుమేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆలయంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి వెంకటేశ్వర్లు, దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తిక మాసంలో శివాలయాల వద్ద స్వామి అమ్మవార్లను దర్శించుకునే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడ చాలా మంచి పుణ్యకార్యమన ఆయన అన్నారు. అంతకుముందు కళావతి దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, భక్తులు పాల్గొన్నారు.

# రారండోయ్.. ఓటేద్దాం

**-పోలింగ్ శాతం పెంపుపై ఎన్నికల సంఘం దృష్టి -ఆదర్శ పోలింగ్ కేంద్రాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం -పరకాల అసెంబ్లీ పరిధిలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు -పరకాల ఉర్దూ పాఠశాలలో మోడల్ మహిళా పీఎస్**




**(పరకాల-ప్రభాతవార్త)**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును ఉత్సాహంగా వినియోగించుకునేందుకు భారత ఎన్నికల సంఘం మోడల్ పోలింగ్ కేంద్రాలకు శ్రీకారం చుట్టింది.ప్రజాస్వామ్య విలువలు ప్రతిబింబించేలా ఓటర్ల శ్రేయస్సు ధ్యేయంగా ఎన్నికల సంఘం చేసిన ఏర్పాట్లు అబ్బురపర్చాయి.మోడల్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను చూసిన ఓటర్లు ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రయోగ త్మకంగా నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గ పరిధిలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.మోడల్ పోలింగ్ కేంద్రాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసేందుకు సిద్ధమయ్యారు.పరకాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మాదారం, నడికూడ మండలం చర్లపల్లి, ఆత్మకూర్ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం మోడల్ పోలింగ్ కేంద్రంగా, పరకాల మున్సిపల్ పరిధిలోనూ ఉర్దూ పాఠశాల పోలింగ్ కేంద్రంలో మోడల్ మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు.మహిళలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆ పోలింగ్ కేంద్రంలో మహిళా అధికారులే ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు.

**కాకతీయ తోరణంతో స్వాగతం..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఆనందంగా ఓటు స్వచ్ఛందంగా వినియోగించుకొనేందుకు మోడల్ పోలింగ్ కేంద్రాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు.ఈ పోలింగ్ కాకతీయ తోరణం, పూల దండలు, బెలూన్లతో పోలింగ్ కేంద్రం గుమ్మాన్ని ముస్తాబు చేశారు.పోలింగ్ కేంద్రానికి కొత్త శోభ సంతరించుకునేలా ఎర్ర, ఆకుపచ్చ రంగు తివాచాలు నేలపై పర్చి కేంద్రం ముందు టెంట్లు వేశారు.వీఐపీ,వీవీఐపీలు వస్తున్నారా? అనే ఆలోచన రేకెత్తించేలా తీర్చిదిద్దారు.ఈ కేంద్రానికి వచ్చే ఓటర్లు శుభకార్యానికి వస్తున్నట్లు ఊహించుకునేలా స్వాగత తోరణాలతో ఆహ్వానం పలికారు.అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి వచ్చే పురుషులు, మహిళలకు వేర్వేరుగా ఏర్పాట్లు చేశారు.పోలింగ్ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, మంచినీటి వసతి, వేర్వేరుగా బాత్ రూంలు అందుబాటులో ఉంచారు.దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకునేలా వీల్ చైర్లను అందుబాటులో ఉంచారు.ఓటేసేందుకు వచ్చే ఓటర్లను మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.

# సాయి మందిరానికి పద్నాలుగేళ్లు..

**1న త్రయోదశ వార్షికోత్సవం**





**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఇద్దరు పోలీసు అధికారుల మస్తిష్కంలో మెరిసిన ఆలోచన ఆచరణరూపం దాల్చి ఇప్పటికి పద్నాలుగేళ్లు. ఆధ్యాత్మిక చింతనతో మొదలు పెట్టిన కార్యక్రమం విజయవంతంగా పూర్తయి వారిందించిన సేవలకు గుర్తుగా నిలిచింది. అదే గూడూరులోని శ్రీషిరిడి సాయినాథుని మందిరం. ఇద్దరి ప్రయత్నంతో అనేకమంది భాగస్వాములై వారి సహాయ సహకారాలతో రూపుదిద్దుకున్న గూడూరు సాయినాథుడి మందిరానికి పదమూడు వసంతాలు పూర్తయి పద్నాల్గవ యేడుకు చేరుకుంటున్న క్రమంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్నేళ్ల క్రితం ఇక్కడ పోలీసు అధికారులుగా పని చేసిన ఇద్దరు సాయి భక్తులు గుడి నిర్మాణానికి పునాది వేయడంతో పాటు సర్వాంగ సుందరంగా సాయినాథుని మందిరం నిర్మించడంలో కృతకృత్యులయ్యారు. ఆనాడు వందలు మొదలుకొని లక్షల రుపాయల వరకు నగదు, స్థలాలు, వస్తు రూపేణా తమ వంతు సాయంగా అందించిన ఎంతోమంది భాగస్వామ్యంతో నిర్మాణమైన గుడిలో అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ సాయినాథుడు నిత్యపూజలు, హారతులు అందుకుంటున్నాడు. ప్రతి సంవత్సరం గురుపూర్ణిమతో పాటు వార్షికోత్సవ వేడుకలను ఘనంగా ఈ గుడిలో నిర్వహించడం ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా వచ్చే నెల 1న (డిసెంబర్) కార్తీక బహుళ చవితి రోజున కూడా మందిర త్రయోదశ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆరోజు ఉదయం నుండి బాబా గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారు. కరపత్రాల రూపంలో ఈ కార్యక్రమాలను ప్రచారం కూడా చేస్తున్నారు. ఉదయం సు ప్రభాత సేవతో మొదలయ్యే వార్షికోత్సవ వేడుకలో బాబాను అలంకరించి మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు విశిష్టదర్శనం కల్పించనున్నారు. తీర్థప్రసాదాల వితరణ అనంతరం పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన దివంగత చీర మల్లయ్య, లక్ష్మిల స్మారకార్థం గూడూరు హెచ్ఎంగా పని చేస్తున్న వారి పుత్రుడు చీర భిక్షపతి, విజయ దంపతుల ఆధ్వర్యంలో గుడి ప్రాంగణంలో అన్నదాన కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి ప్రతినిధులు తెలిపారు. సాయినాథుని విశిష్ట దర్శన కార్యక్రమానికి ముందు విగ్రహానికి భక్తులు పాలాభిషేకాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ వార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయాలని కోరారు.

# మోడల్ పోలింగ్ కేంద్రాల ముస్తాబు



**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

మండలంలో మాడల్ పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన కేంద్రాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ముస్తాబు చేసారు. ఓటర్లను ఆకట్టుకునే విధంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో స్వాగత ఏర్పాట్లు చేసారు. మండలంలో మొత్తం 51 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో మూడు కేంద్రాలను మాడల్ పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసారు. గూడూరులోని గ్రామపంచాయతి కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్బూత్ను మాడల్ పోలింగ్ కేంద్రంగా, చంద్రుగూడెంలోని బాలికల ఆశ్రమోన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని విమెన్ పోలింగ్స్టేషన్గా , మండలంలోని తేజావత్రాంసింగ్తండాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని యూత్ పోలింగ్ స్టేషన్గా ఎంపిక చేసారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు స్థానిక ఐకెపి అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో మాడల్ పోలింగ్ కేంద్రాలను ముస్తాబు చేసారు. ఈ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా బారికేడ్ల ఏర్పాటుతో పాటు ప్రధాన ద్వారాల వద్ద కొబ్బరి ఆకులు, పూలదండలు కట్టి ఓటర్లను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దారు. ఓటరు అవగాహన అంశాలతో కూడిన రంగురంగుల ముగ్గులు వేసారు. పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకునే లోపే మాడల్ కేంద్రాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేసారు. ముస్తాబు ప్రక్రియలో పాలు పంచుకున్నారు.




## ఏజెన్సీలోని ఆసుపత్రును సందర్శించిన డిఎంహెచ్ఓ



**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఏజెన్సీ ప్రాంతంలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని ప్రభుత్వ వైద్యశాలలు, వెల్నెస్ సెంటర్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన అంబరీష అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి సమీక్షించారు. డిఎంహెచ్ఓ తన సందర్శనలో భాగంగా గూడూరు మండలంలోని భూపతిపేట వెల్నెస్ సెంటర్తో పాటు కొత్తగూడ పిహెచ్సి, పొగుళ్లపల్లి, వేలుబెల్లి వెల్నెస్ సెంటర్లు, కోమట్లగూడెం, గంగారం పిహెచ్సిలతో పాటు బత్తులపల్లి హెల్త్ సెంటర్ను తనిఖీ చేసారు. ఆయా కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలందరికీ టిడి వ్యాక్సినేషన్ చేయాలని, వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించి వారు పరిసరాల పరిశుభ్రత పాటించేలా సూచించాలని కోరారు. క్షయ వ్యాధిని గుర్తించేందుకు తెమడ పరీక్షలు చేయాలని, ముఖ్యంగా రక్తహీనత ఉన్న వారిని గుర్తించి ఐరన్ ఫోలిక్ ట్యాబ్లెట్లను ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. డిఎంహెచ్ఓ వెంట ఎస్యుఓ శ్రీనివాస్, డిపిఎం రుక్మొద్దీన్ ఉన్నారు.

## బయటపడని ఓటరు నాడి

**-నేడు పోలింగ్**

**-పోలింగ్ శాతంపైనే అభ్యర్థుల ఆశలు**

**(పరకాల-ప్రభాతవార్త)**

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి రెండు రోజుల ముందే తెరపడిన విషయం తెలిసిందే.నియోజకవర్గంలో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది.పోలింగ్ సరళిని బట్టి ఏ అభ్యర్థి గెలిచే అవకాశాలు ఉన్నాయనే విషయం తేలనుంది.అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ పర్సంటేజీ పైనే అభ్యర్థులు ఆశలు పెట్టుకున్నారు.

**ప్రచారంపై విశ్లేషణ..**

నెల రోజుల నుంచి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీల అభ్యర్థులు కులాల వారిగా విశ్లేషణలు చేసుకుంటున్నారు.ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు గతంలో ఎన్నడూ లేని విధంగా గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అన్ని వర్గాల వారిని కలిసి ఓట్లు వేయాలని కోరిన అభ్యర్థులు నియోజకవర్గంలో ఉన్న కులాల వారిగా ఓటరు జాబితాలను ముందుంచుకుని సమీకరణలు చేస్తున్నారు.ముఖ్యంగా మహిళ, యువత ఓట్లు ఎవరికి ఎక్కువ వస్తే వారే గెలిచే అవకాశం ఉంటుందని చర్చించుకుంటున్నారు.

**బయటపడని ఓటరు నాడి..**

అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి అన్ని ప్రధాన పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో అన్ని పార్టీ సభలు, సమావేశాలకు జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు.కానీ ఈ ఎన్నికల్లో ఓటరు ఏ పార్టీ మద్దతు పలుకుతాడో బయట పడడం లేదు.ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికి వారు సొంతంగా సర్వేలు చేయించుకున్నారు.ఎవరి సర్వే వారికి అనుకూలంగా వచ్చిందని తెలుస్తోంది.గెలుపు ఓటములపై ఎవరి ధీమాలో వారున్నారు.

**పోలింగ్ శాతంపై ఆశలు..**

నియోజకవర్గంలోని గీసుకొండ, సంగెం, పరకాలలో ఎక్కువ శాతం ఓట్లు ఉన్నాయి.దీంతో ఈ మూడు మండలాల్లో ఓటింగ్ శాతం పెరిగితే లాభం చేకూరుతుందని ప్రధాన పార్టీల అభ్యర్థులు భావిస్తున్నారు. ఎన్నికలు దగ్గరపడినా ఓటరు నాడి బయట పడకపోవడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.

# ఇసుక లారీలతోనే ప్రమాదాలు

**మేడారం, ప్రభాతవార్త :**
ఇసుక లారీలతోనే తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తీవ్ర గాయాలతో మృతి చెందడం, స్వల్ప గాయాలతో ఆసుపత్రి పాలు కావడం జరుగుతుంది. రెండు రోజుల కిందట ఏటూరునాగారం చెక్‌పోస్టు ఇవతల వేగంగా వస్తున్న ఇసుక లారీ కారును ఢీ కొట్టింది. కారుకు కుడి వైపున తగలిన ప్రమాదంతో అందులో ప్రయాణిస్తున్న ఒక యువకుడు కుడి చెయ్యి విరిగి తలభాగం అంతా తీవ్రంగా గాయపడింది. చెక్ పోస్టు వద్దనే ఈ సంఘటన జరగడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. అడ్డు అదుపు లేకుండా వేగంగా వెళ్తున్న ఇసుక లారీలతో ప్రాణాంతకంగా మారింది. వీటిని అదుపు చేసి వేగాన్ని నియంత్రణ చేసే వాళ్ళే కరువయ్యారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

**-రోడ్లు నాశనం .. వంతెనలు కూలడం**

ఇసుక లారీలతో రోడ్లు నాశనం కావడం, వంతెనలు పోవడం వంటివి జరుగుతున్నాయి. తాడ్వాయి సమీపంలోని జలగలంఛ వంతెనపై రోడ్డంతా కొట్టుకుపోయింది. ప్రమాదం అంచునకు చేరుకుంది. ఈ వంతెనపై పెద్ద పెద్ద గొయ్యి పడింది. హైవే పై గల ఈ వంతెన కూలితే రవాణా అంతా నిలిచిపోతుంది. వారం రోజుల పాటు ప్రయాణికులు నరకయాతన పడాల్సి వస్తుంది. వర్షాకాలంలో తాత్కాలికంగా వేసిన ఇసుక బస్తాలు సైతం కొట్టుకుపోయాయి. ప్రమాదం పొంచి ఉంది. అంతేకాకుండా దీనికి సమీపంలో గల గుండ్ల వాగు వంతెన కూడా రెండు ప్రదేశాలలో గుంతలు పడ్డాయి. వాహనాల రాకపోకలకు తాత్కాలికంగా పనులు చేపట్టారు. ఇసుక లారీల రవాణా వలన ఆ గుంతలు కాస్తా పెద్దదిగా మారాయి.

**-పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా అధికారులు**



జలగలంఛ వంతెన రోడ్డంతా కొట్టుకుని పోయింది. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులకు తెలిసినప్పటికి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు సైతం చూసి చూడనట్లుగా ఉంటున్నారు. ఈ రెండు వంతెనలు కూలితో రవాణా కష్టాలు ఏర్పడతాయి. ఈ పనులు మరమ్మత్తుల్లో చేపట్టే దాక తాడ్వాయి క్రాస్ నుండి మేడారం నుండి వెళ్ళాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెండు వంతెనలపై తాత్కాలిక పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు జరగబోవు ఎన్నికలకు భారీ బందోబస్తు

**-రెండు వేలకుపైగా పోలీసు బలగాల రాక -ప్రత్యేకమైన వ్యూహంతో కదులుతున్న జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్**

**ప్రభాతవార్త, ములుగు :**
గురువారం జరగబోవు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సజావుగా సాగేలా పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ తగు అన్ని చర్యలను చేపట్టారు. ములుగు జిల్లాకు ఇప్పటికే సెంట్రల్ అర్మడ్ పోలీస్ ఫోర్స్ బలగాలు 19 కంపెనీలలో 1300 మంది వీచ్చేసారు. జిల్లా పోలీసు విభాగంలో 650 మంది ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం నుండి హోంగార్డ్స్‌ను 300 మందిని ఇతర డిపార్ట్మెంట్స్ నుండి 78 మందిని ఎలక్షన్ విధులకు కేటాయించచారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో 307 పోలింగ్ కేంద్రాలు 202 పోలింగ్ లొకేషన్స్ ఉన్నాయని వీటిలో సాధారణ, సమస్యత్మక, మావోయిస్టులచే హాని ఉన్న పోలింగ్ కేంద్రాలుగా విభజించామని, దానికి అనుగుణంగా భద్రత చర్యలు చేపట్టామని తెలియజేశారు. ములుగు జిల్లాలో వామపక్ష తీవ్రవాద ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున ఎన్నికలలో ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నామని, మావోయిస్టు హానీ ఉన్న పోలింగ్ కేంద్రాల చుట్టూ మూడంచల భద్రత వ్యవస్థ పొందుపరిచామని, దీనిలో భాగంగా గ్రేహౌండ్స్ పార్టీ, జిల్లా స్పెషల్ పార్టీ, సెంట్రల్ అర్మడ్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లచే గస్తీ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. మారు



మూల గ్రామాలలో అటవీ ప్రాంతాలలో ఈవీఎంల తరలింపులో భాగంగా ఎటువంటి ఆటంకం రాకుండా రోడ్డు ఓపెనింగ్ పార్టీలచే విస్తృత తనిఖీలు చేపట్టామని, వాటితో పాటు ఆకస్మిక వాహనాల తనిఖీ, బైక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా స్ట్రైకింగ్ ఫోర్స్‌ను 10 టీములుగా విభజించామని, వీటిలో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ టీంతో పాటు అనుకొని సంఘటన సంభవిస్తే దాన్ని ప్రతిఘటించేలా క్విక్ రియాక్షన్ టీంను ఏర్పాటు చేశామని, ఇప్పటికే ప్రతి ఒక్క టీం తమ తమ స్థానాలలో విధులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలియజేశారు.

# గొత్తెగూడెం చేరిన కొండ గొర్రె

**మేడారం, ప్రభాతవార్త :**
అడవిలో సంచరిస్తున్న కొండగొర్రె గొత్తెగూడెం చేరిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాడ్వాయి సమీపంలోని కామారం గ్రామానికి దగ్గరగా నివసిస్తున్న గొత్తెకోయ గిరిజనులు మేకలు, పశువులతో అడవిలో మేతను మేపడానికి ప్రతి రోజు వెళ్తుంటారు. కామారం గ్రామం తరువాత మేడారం సమీపంలోకి వెళ్ళగానే కొండగొర్రె పల్లి ఒకటి మేకల మందలో కలిసింది. సాయంత్రం ఇంటికి చేరుకోగానే మేకలలో ఉన్న కొండ గొర్రె పిల్లను గొత్తికోయ గిరిజనులు చూశారు. భద్రాచలం పిల్లను దాచి మేక పాలు పట్టడం చేశారు. రెండు, మూడు రోజుల తరువాత అడవి జంతువు పిల్లను గూడెంకు చేరిన విషయాన్ని జంతు విభాగం అధికారులకు తెలిపారు. కొండగొర్రె పిల్లలను తీసుకుని వెళ్ళి వైల్డ్ లెఫ్ రేంజన్ చౌకత్‌అలీ ఆఫీసులో ఉండగా గొత్తికోయలు వెళ్ళి అతనికి ఇచ్చారు. జరిగిన విషయాన్ని అంతా అతని దృష్టికి తెచ్చారు. కొండగొర్రె పిల్లను అప్పగించిన కామారం గొత్తె కోయలను అభినందించారు. ఖతే తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. కొండ గొర్రె పిల్లలను వరంగల్ తీసుకు వెళ్ళి జూ పార్కులో వేశారు. ఈ క్రమంలో అడవి జంతువుల సంరక్షణ



చేయాల్సి న అధికారులు పట్టించుకోకపోవడంతో అడవిలో ఉంటున్న అడవి జంతువుల పిల్లలు గ్రామాలకు చేరుతున్నాయి. ఇప్పటికైనా ఫారెస్టు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని అడవి జంతువుల సంరక్షణకు చర్యలు చేపట్టినట్లు అయితే బాగుంటుందని అంటున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి స్వరూపారాణి, మరో సెక్షన్ అధికారి లింగయ్య, బీట్ అధికారి నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

**ఆరు జోన్లు..ఆరు రూట్లు**

**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30న మండలంలో జరగనున్న పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలోని ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 51 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూటింగ్ సెంటర్ల నుండి పోలింగ్ సిబ్బంది ఇవిఎంలతో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఇందుకొరకు మండలాన్ని ఆరు జోన్లుగా చేసి ఆరుగురు సెక్టోరియల్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి నియమించారు. మరో ఆరుగురిని రూట్ ఆఫీసర్లుగా నియమించగా పోలింగ్ సిబ్బందిని వారి ఆధ్వర్యంలో బస్సులలో పోలింగ్ కేంద్రాలకు చేర్చారు. మండలంలోని 51 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు 51 మంది పిఒలు, 51 మంది ఏపిఒలతో పాటు 102 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్ల చేసి ఉంచగా ఎన్నికల కమీషన్ షెడ్యూలు ప్రకారం



గురువారం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. పోలింగ్ తీరును పరిశీలించేందుకు మైక్రో అబ్జర్వర్లు కూడా మండలంలో పర్యటించనున్నారు. మండలంలో మొత్తం 46591 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్ర సాయుధ బలగాల సహకారంతో స్థానిక పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టారు.

# ములుగు వార్త

## అటవి గ్రామాల గిరిజనులకు రవాణా కష్టాలు..!

**-వర్షాకాలం వచ్చిందంటే వ్యాధులతో ప్రాణాంతకమే**

**-శతాబ్దాల కాలంగా బంధాల పరిధి గ్రామాలకు రోడ్లు లేనట్లే**

**-వాగులు దాటితేనే అధికారులు ఆ గూడెంలకు చేరేది**

**-వ్యాధులు వస్తే గాలిలో ప్రాణాలు కలవాల్సిందే**

**మేడారం,ప్రభాతవార్త :**



అటవీ గ్రామాల గిరిజనులకు రవాణా కష్టాలు తప్పని విధంగా ఉన్నాయి. శతాబ్దాల కాలంగా రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడం మూలంగా గిరిజనులకు రవాణా లేకుండా పోయింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండల కేంద్రానికి దూరంగా విసిరిపారేసినట్లుగా అడవుల్లో 50 కిలో మీటర్ల దూరంలో ఉంటున్నారు. గుట్టల మధ్యలో అడవుల్లో ఉంటున్న బంధాల గ్రామపంచాయతీ పరిధిలోని పోచాపురం, నర్సాపురం, బొల్లెపల్లి, అల్లిగూడెం గ్రామాలకు వెళ్ళాలంటే రోడ్డు లేదు. కొడిశెలకు కిలోమీటర్ దూరంగా ప్రధాన రోడ్డు నుండి అడవిలోకి వెళ్ళాల్సి ఉంటుంది. పోచాపురం గుట్ట దాటితో వాగు వస్తుంది. ఆ తరువాత ఎడమవైపున బందాల గ్రామం ఉంటుంది. కుడి వైపుకు వెళితే గొల్లెపల్లి, అల్లిగూడెం, నర్సాపురం గ్రామాలు కిలోమీటర్ దూరానికి ఒకటి ఉంటుంది. దట్టమైన అడవిలో కాళి నడకన మాత్రమే వెళ్ళాల్సి ఉంటుంది. వర్షాకాలం వస్తే వ్యాధులతో ప్రాణాంతకంగా ఉంటుంది. సబ్ సెంటర్‌లు కానీ, ఆర్‌ఎంపీ వైద్య క్లీనిక్‌లు కానీ ఉండవు. 50 కిలోమీటర్ల దూరం వస్తే పస్ర రావాల్సిందే. అప్పటికే వ్యాధి విషమిస్తే ప్రాణాలు గాలిలో కలవాల్సిందే. బంధాల గ్రామానికి చెందిన ఆగబోయిన సంధ్య అనే యువతికి అనారోగ్యం భారిన పడింది. కావడిలో వేసుకుని గ్రామస్తులు 10 కిలోమీటర్లు మోసుకుని రోడ్డుకు చేర్చారు. కొడిశెల నుండి అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ మెరుగైన వైద్యం అందిస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గిరిజన గ్రామాలకు రోడ్లు మాత్రం వేయడం లేదంటున్నారు.

## ఉప్పరపల్లిలో విద్యార్థి వాలంటీర్ల ఏర్పాటు

**చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎన్నికల కోసం పాఠశాల విద్యార్థులను వాలంటీర్లుగా ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు సహాయపడేందుకు ఎన్నికల కమీషన్ ఆదేశం మేరకు కొంత మంది విద్యార్థులను వాలంటీర్లుగా ఏర్పాటు చేసినట్లు పాఠశాల హెచ్‌ఎం జయ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు చెలుకలపల్లి సిద్దార్థ, ప్రభాకర్, నిక్సన్, మురళికృష్ణలు, సహాయకులుగా ఉండనున్నారు. విద్యార్థులు పూర్తి స్థాయిలో తగు సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**చెన్నారావుపేట, నవంబర్ 29, ప్రభాతవార్త**
అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వాహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం మండలంలోని 31 గ్రామాలలో 40 పోలింగ్ బూత్‌లు అందుబాటులో ఉన్నాయి. అలాగే 40మంది ప్రొసీడింగ్ ఆఫీసర్లు, మరో 40మంది అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు, మరో 80మంది అదనపు ప్రొసీడింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. మొత్తం మండలంలో 31273మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం ఆయా గ్రామాల్లో అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అలాగే ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో పటిష్టపోలీస్ బందోబస్తు చేపట్టారు.



# నేడే పోలింగ్.. ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రభాతవార్త-సుబేదారి:

హను మకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో గురువారం జరగనున్న పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. వరంగల్ ఏను మాములలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాల ఈవీఎంల పంపిణీని కలెక్టర్ పరిశీ లించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురు వారం ఉదయం 7 గంటల నుంచి సాయ ంత్రం 5 గంటల వరకు నిర్వహించే పోలింగ్కు సర్వం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికలను సమర్థ వంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాం గం అంతా సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఎన్నికలను పకడ్బందిగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఈవీఎంలతో పాటు ఇతర పోలింగ్ సామగ్రి తరలింపును కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సంద ర్శించిన కలెక్టర్ ఈవీఎంలు ఇతర పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.



పోలింగ్ విధులకు హాజరైన అధికారులు సిబ్బంది హాజరు వివరాలను జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్. గోపాలకృష్ణ, పోలింగ్ అబ్జర్వర్ తోగో కర్గా, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిగి తెలుసు కున్నారు. పోలంగ్ అధికారులు సిబ్బందితో మాట్లాడారు. ఈవీ ఎంల మెమోను పరిశీలించారు. ఈ సంద ర్భంగా రిటర్నింగ్ అధికారులు, సెక్టొరియల్ అధి కారులు, పోలింగ్ అధికారులు, అదనపు పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులకు కలెక్టర్ సలహాలు సూచనలు చేశారు. ఈవీఎంలు, పోలింగ్ సామగ్రి పోలింగ్ కేంద్రాలకు తరలించే వాహనాల గురించి కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఏనుమూములలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను పరిశీ లించారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న పోలింగ్ సిబ్బందికి భోజన సదు పాయాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు గురించి పోలీస్ అధికారులు సిబ్బందికి సెంట్రల్ జోన్ బిసిపి ఎంఎ భారీ పలు సూచనలు చేశారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు ఎన్నికల సామగ్రితో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది వాహనాల ముందు జిల్లా జనరల్ అబ్జర్వర్ డాక్టర్ హెచ్.ఎన్ గోపాలకృష్ణ, కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా,



రిటర్నింగ్ అధికారులు రమేష్, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాం

**-ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో పోలీసు బలగాల డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ వద్ద ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..శాంతియుత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో సుమారు 2000 మంది, ఛత్తీస్‌ఘడ్ హోం గార్డులు, సిఆర్‌పిఎఫ్, జిల్లా పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా పరిధిలో భూపాలపల్లి, మంథని నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. బందోబస్తులో భాగంగా ప్రత్యేక పెట్రోలింగ్, పార్టీలు, రూట్ మొబైల్స్, క్విక‌న రియా క్షన్ టీమ్స్(క్యూఆర్‌టీ)/ స్ట్రయి కింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ 10సిఆర్‌పిఎఫ్ కంపెనీల కేంద్ర బలగాలను, జిల్లా పోలీసుల సేవలను వినియో గిస్తున్నామని, ఎలాంటి ఘటనలు లేకుండా ఎన్నికలు ప్రశాం తంగా ముగిసేలా అన్ని చర్యలు తీసు కున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 405పోలీంగ్ స్టేషన్‌లు ఉన్నాయని, ఇందులో మావోయిస్ట్ ప్రభావిత పోలీంగ్ స్టేషన్‌లు 76, సమస్మాత్మక పోలీంగ్ కేంద్రాలు 102ఉన్నాయన్నారు. మావోయిస్ట్, సమస్మాత్మక పోలీంగ్ కేంద్రాల ప్రశాంత పోలీంగ్ నిర్వహణ కోసం అదనపు పోలీసు బలగాలను మోహ రించామని ఎస్పీ పేర్కొన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవిఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తు న్నామని అన్నారు. ఎన్నికల సందర్భంగా 2అంతర్ రాష్ట్ర, 3ఇంటర్ డిస్ట్రిక్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపడు తున్నా మన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేఖ చర్యలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తూ, ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా



ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియామవళి ఉల్లంఘన కేసులు 18 నమోదు కావడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న అధి కారులకు, పోలీసులకు సహకరిస్తూ ఎన్నికలను పండగలా జరుపుకోవాలని, ఎన్నికల కమీషన్ ఆదేశించిన ఎన్నికల నియమావళిని పాటిస్తూ, స్వేచ్ఛాయుత వాతావ రణంలో ఓటు హక్కును వినియో గించుకోవాలని ఎస్పీ కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్ట డానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు పంచరాదని, శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ కిరణ్ ఖరే వెల్లడించారు.

## వైభవంగా శ్రీసోమేశ్వర ఆలయంలో ఆరుద్రోత్సవం

**-108లీటర్ల ఆవుపాలతో ఏకాదశ రుద్రాభిషేకం**

పాలకుర్తి, నవంబరు 29 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని కోరిన కోర్కెలు తీర్చే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో కార్తీక మహోత్స వంలో భాగంగా ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని ఆరుద్రోత్స వం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం 108లీటర్ల ఆవుపాలతో అభిషేకం, గర్భాలయ దీపోత్స వం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్స వం కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈసందర్భంగా శ్రీరామదాసు భజనమండలి ఆధ్వర్యంలో భజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న, అర్చకులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## డబ్బులతో దొరికిన సీఐ సస్పెండ్

మొదటి పేజి తరువాయి

కారులో డబ్బులు తీసుకెళ్తూ దొరికిన వరంగల్ అర్బన్ ఎక్సైజ్ సీఐ అంజిత్ రావును సస్పెండ్ చేస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. పర్మిషన్ లేకుండా హెడ్క్వార్టర్స్ నుంచి వెళ్లినందుకు సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 27న వరంగల్ నుంచి కారులో డబ్బులు తీసుకెళ్తుండగా మేడ్చల్ జిల్లా చెంగిచర్ల వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఆయనను అడ్డుకుని, దాడి చేశారు. సుమారు రూ.6 లక్షల వరకు నగదును గుర్తించారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి



ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటేసేందుకు వచ్చే ఓటర్లకు తాగునీరు ర్యాంపు, తదితర సౌక ర్యాలను కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా యు వత ఓటు హక్కును వినియోగించుకునే విధంగా స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్ర మాలు చేపట్టినట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ పరకాల నియోజక వర్గాల్లో 484 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను కల్పించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్, మీడియా కంట్రోల్ రూమ్, వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

## ప్రతీ ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:




100 శాతం ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని యూని వర్సల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చొల్లేటి కిరణ్ అన్నారు. ప్రజాస్వా మ్యంలో అందరూ ఓటు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని అధి కారులను ప్రజలు ప్రోత్స హించాలని, పోలింగ్ బూత్‌లో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిం చడం జరిగిందన్నారు.

## ఎన్నికలు సజావుగా జరిగేందకు చర్యలు

**-డీసీపీ సీతారాంనాయక్**

పాలకుర్తి, నవంబరు 29 ప్రభాతవార్త :

పాలకుర్తి నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల ప్రక్రియలో జనగామ డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో ఏసీపీ వర్ధన్నపేట ఎన్నికల నోడల్ ఆఫీసర్ రఘుచందర్, సీఐ పాలకుర్తి, వర్ధననపేట పర్యవేక్షణలో దాదాపు 900మంది పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు




నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా డీసీపీ సీతారాం ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో సిబ్బందితో కలిసి దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు, 144సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు సహకరించి ఎన్నిక ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ జోన్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో 38,127మంది ఓటర్లు

బచ్చన్నపేట, నవంబరు 29 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలో 38,127మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుషులు 18,957మంది ఓటర్లు కాగా, మహిళ ఓటర్లు 19,169మంది ఉన్నారు. తహసీల్దార్ విశాలాక్షి పర్యవేక్షణలో ఆయా గ్రామాల్లోని 47బూతుల్లో సకల వసతులు, సౌక ర్యాలు కల్పించినట్లు, విద్యుత్, తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాట్లతో పాటు పోలింగ్ బూత్‌లలో సీసీకెమెరాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఓటర్లు అందరూ కూడా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.